రామగుండం పీఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

బాధ్యతగా విధులు నిర్వహించాలి

- పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్
- రామగుండం పోలీస్‌స్టేషన్ తనిఖీ

జ్యోతినగర్ (రామగుండం), డిసెంబర్ 19: ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన రామగుండం పోలీస్‌స్టేషన్‌ను గురువారం సందర్శించి, మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. వారి సమస్యల పరిష్కారంపై నమ్మకం కలిగించి, నేరంపై తక్షణమే స్పందించాలన్నారు. పల్లెనిద్ర కార్యక్రమంతో గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకోవాలన్నారు. గంజాయి, మత్తుపదార్థాల సరఫరా, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, కోర్టు పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి ఎస్ఐని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ రమేశ్, రామగుండం సీఐ ప్రవీణ్, ఎస్ఐలు సంధ్యారాణి, ఉదయ్‌కిరణ్, వెంకట్, సిబ్బంది ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Sri Gisala Satyanarayana, S/o. Nagabhushanam, Age: 58 years, Occ: Business, H.No. 10-61/3, Kalvacherla(V), Ramagiri (M), Peddapalli (D) open land admeasuring to an extent of 484 Sq.yards (or) 404.68 Sq.mtrs out of Sy.No. 122/A/B/1, situated at Kalvacherla (V), Ramagiri (M), Peddapalli (D), Registration District Karimnagar & Sub-District Manthani, having the following the Boundaries, లో కల ఈ హద్దులు.
East: Land of Seetharamaiah
West: Road
North: Land of Donga Narayana
South: Land of Mallanna
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Smt Arkala Sravanthi, W/o. Arkala Shekar, Age: 34 years, Occ: Business, H.No. 4-37/1, Murmur(V), Anthergaon (M), Peddapalli (D) open land admeasuring to an extent of 484 Sq.yards (or) 404.68 Sq.mtrs out of Sy.No. 39D/2 situated at Yellampalle (V), Anthargaon (M), Peddapalli (D), Registration District Karimnagar & Sub-District Ramagundam, having the following the Boundaries, లో కల ఈ హద్దులు.
East: Road
West: Land of Yadandla Manasa
North: Land of Gummula Narsaiah
South: Land of Elukapelli Venkanna
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★My Son, THOUTU AKHIL S/o THOUTU KANAKAIAH, THOUTU MANGA (Mother), Age 16 Year, Student of Class 10th, shall henceforth be known as THOUTU AKHIL, S/o THOUTU LACHAIAH, THOUTU BHAGYA (Mother)
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేడు 'డయల్ యువర్ డీఎం'

మంథని, డిసెంబర్ 19: స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు 7382825923 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్19: ఆర్టీసీ సేవలు, సలహాల కోసం శుక్రవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని చేపట్టినట్లు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు 9959225922కి కాల్ చేసి సలహా లు, సమస్యలు చెప్పాలన్నారు.

సర్వే పరిశీలన

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 19: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రాఘవాపూర్‌లో చేపట్టిన ఇంటింటి సర్వేను గురువారం పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఇక్కడ జీపీ కార్యదర్శి తూముల రవి, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కట్కూరి సంపత్ ఉన్నారు.

బాల్యమిత్రుల చేయూత

కోల్‌సిటీ, డిసెంబర్ 19: గోదావరిఖనికి చెందిన దేవరాజపాపయ్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని గురువారం బాల్యమిత్రులు పరామర్శించారు. వారి వంతుగా రూ.40వేలు రాజపాపయ్య కుమార్తె పేరు మీద బ్యాంక్‌లో ఎఫ్‌డీ చేసి సంబంధిత పత్రాన్ని దేవరాజ పాపయ్య భార్యకు అందించారు.

బాధిత కుటుంబానికి ఎఫ్‌డీ పత్రాన్ని అందజేస్తున్న బాల్య మిత్రులు

ప్రాథమిక విద్యను పటిష్టం చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కలెక్టరేట్‌లో ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

సమావేశానికి హాజరైన అధికారులు, ఉపాధ్యాయులు

పెద్దపల్లి, డిసెంబర్19: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను మరింత పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమావేశమై, మాట్లాడారు. ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం చేసేందుకు విద్యార్థుల్లో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకు మధ్యాహ్నం షె డ్యూల్‌లో 7, 8వ పీరియడ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఈవో మాధవి, జిల్లా సమగ్రశిక్షా సమన్వయకర్త పీఎం షేక్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇండ్ల దరఖాస్తుల సర్వే

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం పెద్దపల్లి పట్టణంలో 35వ వార్డు అమర్ నగర్‌లో చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్లు సర్వే పూర్తి చేయాలన్నారు. ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతి తెలిసేలా ఫొటో యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ ఉన్నారు.

షీ టీం సేవలపై అవగాహన

రామగిరి, డిసెంబర్ 19: బేగంపేటలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీం సేవలపై ఇన్‌చార్జి మల్లన్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీడ్రగ్స్‌పై షీ టీం మెంబర్ స్నేహలత వివరించారు. రద్దీ ప్రాంతాలు, కళాశాల వద్ద వేధింపులకు గురయితే వెంటనే 6303923700 నంబర్‌కి కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇక్కడ షీ టీం సభ్యు డు సురేశ్, హెచ్ఎం రాంకిషన్‌రావు ఉన్నారు.

దారి సమస్య పరిష్కరించాలని..

- సెల్‌టవర్ ఎక్కి నిరసన
- ఏసీపీ హామీతో కిందికిదిగిన మల్లేశ్

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్19: పంద్లిళ్ల గ్రామానికి చెందిన కొండపర్తి మల్లేశ్ దారి సమస్యతో గురువారం సెల్‌టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేశ్ ఘటనాస్థలానికి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పినా వినలేదు. దీంతో ఈ విషయాన్ని ఏసీపీ గజ్జి కృష్ణకు ఎస్ఐ తెలియజేశాడు. ఏసీపీ హామీ మేరకు మల్లేశ్ కిందకి దిగడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. భాదితుడు మల్లేశ్ మాట్లాడుతూ, మా అన్న కొమురయ్య, తనకు మా నాన్న సమానంగా భూమి పంపకాలు చేశాడని.. పక్కపక్కనే ఇండ్లు కట్టుకున్నామని తెలిపారు. మా ఇంటి వరకు సీసీ రోడ్డు మంజూరు కాగా, అన్న కొమురయ్య సీసీ రోడ్డు వేయకుండా అడ్డుపడుతున్నాడని వాపోయాడు. ఈ విషయమై పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరిగిందన్నాడు. సమస్య పరిష్కారం కోసం సెల్‌టవర్ ఎక్కానని, ఏసీపీ హామీతో కిందికిదిగానని మల్లేశ్ తెలిపాడు.

హోం మంత్రి క్షమాపణలు చెప్పాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్19: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బేషరుతుగా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అశో క్ మాట్లాడుతూ, బుధవారం రాజ్యసభలో అమిత్‌షా మాట్లాడుతూ హేళనగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తక్షణమే అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్, నాయకులు సీపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, సీపెల్లి దిలీప్, ఇమ్రాన్, సూరజ్, సిద్ధార్థ్, తదితరులు ఉన్నారు.

మంథని, డిసెంబర్ 19: స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు గురువారం పాలాభిషేకం చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.

పెద్దపల్లి టౌన్: జిల్లా కేంద్రంలోని నినదిస్తున్న నాయకులు

గోదావరిఖని, డిసెంబర్ 19: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖండించారు. ఇక్కడ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, ఆర్జీ-1 నేతలు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, సానం రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరిరావు, జంగాపల్లి మల్లేశ్, నవీన్ కుమార్, ఎం రామన్న, శ్రీకాంత్, రమేశ్ ఉన్నారు.

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాల సంఘం నేతలు

మాలల ముందస్తు అరెస్ట్

- అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఎక్కడికక్కడే అడ్డుకున్న పోలీసులు

ఓదెల, డిసెంబర్ 19: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చలో అసెంబ్లీ ముట్టడికి మాల సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ క్రమంలో సంఘ నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా, పొత్కపల్లి పోలీసులు ముందస్తుగా గురువారం అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులను సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.

అరెస్ట్ అయిన వారిలో మాల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య, డివిజన్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నాయకులు గొర్రె కరుణాకర్, కిషన్, శ్రీనివాస్, రమేశ్, జితేందర్, భూమయ్య, తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 19: చలోఅసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల కులస్తులను గురువారం తెల్లవారుజామును గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ సంఘం నాయకులు మద్దెల శ్రీనివాస్, కడమాడ శ్రీహరి, మాలం మధు, దేవి లక్ష్మీనర్సయ్య, గడ్డం నారాయణ, పిట్టల వెంకటి ఉన్నారు.

21న ఉచిత వైద్య శిబిరం

కమాన్‌పూర్, డిసెంబర్ 19: మండల కేంద్రంలోని అంగడి బజారులో పర్చూన్ మెడికల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని బీజేపీ సీనియర్ నాయకుడు మచ్చగిరి రాము తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ నాయకులు జంగపల్లి అజయ్, ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపల్లి శ్రీనివాస్, మల్యాల అరుణ్‌కుమార్, కొయ్యడ సతీశ్, తదితరులు ఉన్నారు.

కరెంట్ బకాయిలు చెల్లించండి

- లేదంటే విద్యుత్ సరఫరా తొలగిస్తాం
- ఇళ్లిల్లూ తిరుగుతున్న ట్రాన్స్‌కో సిబ్బంది

కోల్‌సిటీ, డిసెంబర్ 19: విద్యుత్ బకాయిలు కట్టండి.. లేదంటే కనెక్షన్ తొలగిస్తాం.. అంటూ ట్రాన్స్‌కో సిబ్బంది గోదావరిఖనిలో ఇళ్లిల్లూ తిరుగుతూ పాత బిల్లులను వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కొద్ది నెలల పాటు ఆలస్యం చేసింది. ప్రజా పాలన డివిజన్ సభలలో 200యూనిట్ల ఉచిత కరెంట్ కోసం లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించినా కార్పొరేషన్ పరిధిలో 50శాతం మందికి వర్తించలేదు. దీంతో ప్రభుత్వం స్పందించి ఎంపీడీవో, కమిషనర్ కార్యాలయాల్లో మళ్లీ దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. అయితే ఈ మధ్యలో వచ్చే బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని స్వయాన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటన చేశారు. దీంతో చాలామంది బిల్లులు చెల్లించలేదు. తర్వాత జీరో బిల్లు వస్తున్నప్పటికీ.. పాత బిల్లులను ట్రాన్స్‌కో సిబ్బంది అడగలేదు. ఏడాది తర్వాత గురువారం నుంచి గోదావరిఖనిలోని పలు డివిజన్లలో ట్రాన్స్‌కో సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ బకాయిలు చెల్లించాలని.. లేదంటే కరెంట్ సరఫరా తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. దాంతో వినియోగదారులు కంగుతిన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చే బిల్లులు చెల్లించవద్దని అప్పుడే చెప్పారు కదా అని వినియోగదారులు అడిగితే.. దాంతో తమకు సంబంధం లేదని అధికారులు చెప్పడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

పెద్దపల్లి, డిసెంబర్19: పెద్దపల్లి ఐటీఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలు, యాచకులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ సభ్యులు కైలాస నరేశ్, కోల మృత్యుంజయం, నాళ్ల శ్రీధర్, గుర్రాల రాజు సహకారంతో దుప్పట్లు అందించామని అధ్యక్షుడు కొట్టె లక్ష్మయ్య తెలిపారు. ఇక్కడ సభ్యులు అన్నెడి వెంకటరెడ్డి, చింతపండు రాజమల్లు, గుంటి కుమారస్వామి, గండు వెంకటేశం, దశరథం, జయపాల్ ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 19: బండారికుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం కౌన్సిలర్ అంజమ్మ ప్రశాంత్ చిన్నారులకు దుస్తులు పంపిణీచేశారు. ఇక్కడ టీచర్ సుజాత ఉన్నారు.

ధర్మారం, డిసెంబర్19: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం 15మంది మహిళా పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి దుప్పట్లు పంపిణీ చేశారు. ఇక్కడ క్లబ్ రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ కామని శ్రీనివాస్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, ట్రెజరర్ కట్ట రమేశ్, వైస్ ప్రెసిడెంట్-1 ఇప్ప మల్లేశం, క్లబ్ సభ్యులు ఈగం ప్రసాద్, ఉప్పులంచ దయానంద్, అక్కినపల్లి చంద్రయ్య, మహిపాల్, కొత్త మనోహర్, తదితరులు ఉన్నారు.

అసెంబ్లీలో తీర్మానం చేయండి

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 19: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ హైపవర్ కమిటీ వేతనాల అమలుపై అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. మూడు రోజుల డిమాండ్స్ డేలో భాగంగా గురువారం ఆర్జీ-2లోని పలు విభాగాల్లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కోల్‌బెల్టు ఎమ్మెల్యేలు, మంత్రులు వెంటనే ప్రస్తావించి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఇరుగురాల గట్టయ్య, విజయలక్ష్మి, పోచం, గుడిసెల రాయమల్లు, రాయలక్ష్మి, రవి, ఉమ, కళమ్మ, శంకరమ్మ తదితరులు ఉన్నారు.

నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

సెక్టార్-3లో వెల్ బేబీ షో

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 19: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 సెక్టార్-3 డిస్పెన్సరీలో నిర్వహించిన వెల్‌బేబీ షోను ఆర్జీ-2 జీఎం వెంకటయ్య గురువారం ప్రారంభించారు. పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుంచే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ నేత రవీందర్, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం అనిల్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, పద్మ, సాహితీ ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన నేతలు

జ్యోతినగర్, డిసెంబర్ 19: ఎన్టీపీసీకి ఇటీవల బదిలీపై వచ్చిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) ఎండీ యూసుఫ్‌ను గురువారం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నేతలు ఎన్టీపీసీలోని ఏఎల్‌సీ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇక్కడ జేఏసీ నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, నాగభూషణం, రాజమల్లయ్య, తదితరులు ఉన్నారు.

పలు గ్రామాల్లో ఇండ్ల సర్వే తనిఖీ

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 19: ముస్త్యాల, జల్లారం, చందనాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డీఎల్‌పీవో సతీశ్‌కుమార్ తనిఖీ చేశారు. రోజుకు 50ఇండ్ల సర్వే తగ్గకుండా చేయాలని, వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 19: ఓదెల మండలం జీలకుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా.. గ్రామంలో భూపంచాయితీలు చేస్తున్న ఎస్‌జీటీ రౌతు కవిశ్వర్‌పై చర్యలు తీసుకోవాలని డీఈవో మాధవికి ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవోకు విన తిపత్రం అందజేశారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, ఆదిత్య, రాజు, వినయ్ ఉన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ శిక్షణ

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 19: స్థానిక రెయిన్‌బో స్కూల్‌లో గురువారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మోటివేషన్ శిక్షణ ఇ చ్చింది. వక్తలుగా ఐసీఐ గోదావరిఖని శాఖ ఇంపాక్ట్ ట్రైనర్స్ రమేశ్‌అబ్బా, దేవీలక్ష్మీనర్సయ్య, మేజిక్‌రాజా హాజరయ్యారు. ఇక్కడ పాఠశాల ఏవో వెంకటఆదిత్య, ఇన్‌చార్జి వేణుమాధవ్, సర్వేశ్, తదితరులు ఉన్నారు.

మహిళలకు ఆటలపోటీలు

రామగిరి, డిసెంబర్ 19: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సీఎన్‌సీవోఏ క్లబ్‌లో మహిళలకు ఆటలపోటీలు నిర్వహించారు. లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర్‌రావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు హాజరై పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 23న బహుమతులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ సంయుక్త కార్యదర్శి హరిణి, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు కోమలి, ప్రసన్న, లావణ్య, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకుడు నాగరాజు, తదితరులు ఉన్నారు.

అలాగే ఆర్జీ-2 ఏరియాలోని వివిధ గనుల్లో మహిళా ఉద్యోగులకు ఆటలపోటీలను ఎస్‌వోటూ జీ ఎం రఘుపతి ప్రారంభించారు. ఇక్కడ సేఫ్టీ ఆఫీసర్ రాంమ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, డీపీఎం శ్రీహరి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.

గోదావరిఖని, డిసెంబర్ 19: సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఏరియా దవాఖాన వద్ద చేపట్టిన బేబీషో పోటీలను ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్ ప్రారంభించారు. అలాగే ఆర్జీ-1లోని ఉద్యోగుల క్వార్టర్స్ గృహశోభ పోటీల ఎంపిక పరిశీలన జరిగింది. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్ రాజ్‌కుమార్, ఏఐటీయూసీ నేతలు స్వామి, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లిపోశం, సేవా సెక్రటరీ శిరీష, జాయింట్ సెక్రటరీ బీన సింగ్, చిలుక లక్ష్మి, నీరజ కిరణ్‌రాజ్‌కుమార్ గృహశోభ పోటీల కమిటీ సభ్యులు, డీజీఎం ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, డీజీఎం ఫారెస్ట్ కర్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సారంగపాణి ఉన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం

సుల్తానాబాద్, డిసెంబర్ 19: సుల్తానాబాద్‌లో అదనపు కలెక్టర్ వేణు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు అట్టహాసంగా సీఎం కప్ క్రీడాపోటీలను గురువారం ప్రారంభించారు. మూడు రోజులపాటు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ఒలింపిక్ సంఘంలో కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన సిలివేరి మహేందర్ (సుల్తానాబాద్) ను శాలువాతో సత్కరించారు. ఇక్కడ డీఐఈవో కల్పన, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, డీవైఎస్‌వో సురేశ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, పెటా సంఘం కార్యదర్శి వీ సురేందర్, దాసరి రమేశ్, అం తర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, అలేటి సంపత్‌కుమార్, బొల్లి సత్యం, ఇక్బాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

కరెంట్‌షాక్‌తో యువకుడు మృతి

జగదీశ్ (ఫైల్)

సుల్తానాబాద్ రూరల్, డిసెంబర్19: అల్లీపూర్‌లో మీస చంద్రయ్య-లక్ష్మి దంపతుల కొడుకు జగదీశ్(24) కూరగాయల సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తన పశువుల పాక వద్ద వేలాడుతున్న సర్వీస్ వైర్‌ను ట్రాక్టర్ ట్రాలీ ఎక్కి సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ లైన్‌కు తగలడంతో షాక్ వచ్చి కిందపడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి సుల్తానాబాద్ దవఖానకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. దీంతో బాధతి కుటుంబ సభ్యులు కన